

చనువుగా వుంటాడు. ఉద్యోగంలో కాలక్షేపానికి చేరాననీ, పై సంవత్సరం ఎమ్. ఎస్ సి. లో జేరుతాననీ అందరితో చెప్తాడు. సిగరెట్లు బాగా కాలుస్తాడు. సినిమాలకి తెగ వెళ్తాడు.

శ్రీహరికి ఈ ఇద్దరూ అంటే ప్రాణం. పినతల్లి బిడ్డలైనా స్వంత సోదరులకన్నా ఎక్కువగా, అతనంటే ఆదరం చూపిస్తారు సత్యం, శేషగిరీ. శ్రీహరిది బెజవాడ. తలి తండ్రులకు ఒక్కడే బిడ్డ. ఎం. ఏ. ఎకనామిక్సు పాసయ్యాడు. ఇంకేంచేద్దామా అని ఆలోచిస్తుంటే నాగపూర్‌వచ్చి యల్ యల్. బి.కి కట్టమనీ, లేకపోతే ఐ. ఏ. యస్. కు కృషి చేద్దువుగాని రమ్మనీ సత్యం శ్రీహరిని ఆహ్వానించాడు.

బెజవాడలోవుంటే తలిదండ్రులు పెళ్ళి చేసుకోమని బలవంతపెడ్తారని, ఏదో ఒకటి చేద్దామనీ, అధమం కొంతకాలం సత్యం, శేషగిరులతో సరదాగా కాలక్షేపం చేసినట్లైనా వుంటుందనీ శ్రీహరి నాగపూర్ బయల్దేరాడు.

నాగపూర్ వచ్చిన రెండు రోజుల్లో తను చాలా మంచి పని చేశాననీ, ఈ కొత్త వాతావరణం తనకు చాలా తృప్తిగా వుందనీ శ్రీహరి సంతోషించేడు. ముఖ్యంగా సత్యం, శేషగిరులతో హుషారుగా కాలం గడిచేది. ఎటొచ్చీ మధ్యాహ్నం, తనొక్కడూ వుండాలి. ఏదో పుస్తకం చదువుతూనో, రేడియో వింటూనో కాలక్షేపం చేసేవాడు.

ఏమీలేకపోతే వరండాలో కుర్చీ వేసుకుని, క్రింద వీధివైపు చూస్తుంటే కొంత కాలక్షేపమయ్యేది ఎదురుగా కొన్ని దుకాణాలు వున్నాయి. ఆ వీధెప్పుడూ సందడిగా వుంటుంది సాధారణంగా యువతులే దుకాణాలకి వచ్చి అన్నీ కొనుక్కొని పోతూంటారు. వాళ్ళ కట్టూ, బొట్టూ, వేషం, భాషా అన్నీ పరిశీలనగా చూచేవాడు

అక్కడ స్త్రీలలో చురుకుదనం, చొరవా ఎక్కువ. పైగా ఎలాంటి వాళ్లైనా చక్కని బట్టలూ, కాలికి జోడూ వేసుకుంటారు. నగలు ఎక్కువగా వేసుకోరు బట్టలకిచ్చే ప్రాధాన్యత బంగారపు నగల కివ్వరనిపిస్తుంది తెనుగుదేశంలో స్త్రీలకు నగలమీదవున్న మోజు మహరాష్ట్రపు యువతులలో కన్పించదు.

శ్రీహరి సాయంకాలం దాకా ఒంటరిగా గడిపేవాడు. అయిదు దాటాక, ముందర శేషగిరి వచ్చేసేవాడు. సత్యానికి పనెక్కువవడంవల్ల రాత్రి ఎనిమిదీ తొమ్మిది గంటల దాకా ఆఫీసునుండి వచ్చేవాడు కాదు. శేషగిరీ, శ్రీహరీ సాయంకాలం కాఫీ, టిఫిన్ తినుకుని 'ఆంధ్రా క్లబ్బు'కో, లేకపోతే షికారుగా సైకిలుమీద వూరంతా తిరగడానికో వెళ్లేవారు.

శ్రీహరి బాగా చదువుకున్నవాడేకాక, వింత వింత మనస్తత్వాలను అర్థం చేసుకోవాలని ప్రయత్నించేవాడు. ఆఫీసు పని ఎక్కువవడంవల్లా, స్వభావంచేత ముభావస్తుడవటంవల్లా, సత్యంతో ఎక్కువ కాలం గడపడానికి శ్రీహరికి అవకాశముండేదికాదు.

శేషగిరికి శ్రీహరంటే ఎక్కడలేని భక్తిశ్రద్ధలూ వున్నాయి. ప్రతీవిషయం శ్రీహరితో చర్చించనిదే శేషగిరికి తోచదు. శ్రీహరి బాగా ఆలోచనాపరుడు. అందుచేత శేషగిరి అనేక విషయాలు శ్రీహరి దగ్గర తెలుసుకొనేవాడు.

# ప్రణయావేశం

ఇద్దరు యువకులే అవటంవల్ల సాధారణంగా వారి సంభాషణ స్త్రీలూ, ప్రేమా, ప్రణయం వీటిమీదే నడిచేది ఈ విషయాల్లో శ్రీహరికి పుస్తకజ్ఞానం బోలెడంతవుంది. శేషగిరికి అనుభవ జ్ఞానం గడించాలని ఆతృతవుంది అంతేకాకుండా శేషగిరి, శ్రీహరి మాటల్నిబట్టి—పైకి చెప్పకపోయినా—అతనికీ విషయాల్లో చాలా అనుభవం వుందని అనుమానపడేవాడు శ్రీహరి మాత్రం తన అభిప్రాయాలన్నీ షేక్సిపియర్, షా, లారెన్సు ఆస్కార్‌వైల్డు, మామ్, శరత్తు, చలం మొదలైనవారి రచనలు పరించటంవల్ల ఏర్పడినవని అని చెప్పేవాడు. పైగా ఆ యా గ్రంధాలలోంచి కొటేషన్సు కూడా ఇచ్చేవాడు.

శేషగిరి ఈ గ్రంధాల్నెప్పుడూ చదువలేదు కాని శ్రీహరి ఇచ్చిన కొటేషన్సు బాగా మననం

> మొహం బాగా నల్లబడిపోయిన ఒక మనిషిని హడావుడిగా దంతవైద్యుడి వద్దకు తీసుకువచ్చారు. అతను పరీక్షచేసి "ఇతనికి పళ్లేలేవే, నాదగ్గరకెందుకు తీసుకొచ్చారు?" అని అడిగాడు. "పళ్లను మింగేశాడండీ!" అన్నాడు పేషంటుతో వచ్చిన ఆయన.

చేసేవాడు శ్రీహరి అభిప్రాయాల్ని శ్రద్ధగావినేవాడు స్త్రీలతత్వాన్ని గురించి అనేక ప్రశ్న అడిగేవాడు. ప్రేమ అంటే ఏమిటో నిర్వచించమనేవాడు. శ్రీహరి మపాసా కథలూ, బాల్జాక్ కథలూ చెప్తుంటే శేషగిరికి ఒళ్లు తెలిసేదికాదు.

సాయంకాలం, చల్లనివేళ, నిర్మానుష్యంగావుండే రోడ్లలో చుట్టూ, ఎక్కడ చూసినా మంచి తోటలు కన్పిస్తుండే ప్రదేశాల్లో వెళ్తూ, శ్రీహరీ, శేషగిరీ ప్రేమ గురించి తెలిసీ తెలియని కబుర్లు చెప్పుకుంటూండేవారు

"అయితే అన్నయ్యా! 'ట్రూలవ్' (నిజమైన ప్రేమ) అంటే ఏమిటిరా?"

"అసలు ప్రేమలో స్వార్థం వుండకూడదురా, త్యాగం వుండాలి. తను ప్రేమించిన వ్యక్తికోసం ఎంత త్యాగమైనా చేయడానికి సిద్ధపడాలి నిజమైన ప్రేమ ఈ భూమిమీద జన్మించిన ఏ కొద్ది మందిలోనో వుంటుంది. తక్కిన వారందరూ ప్రేమించుకుంటున్నామనీ, ప్రేమికులమనీ అనుకొంటారుగాని, అవసరమొస్తే కాస్తయినా త్యాగం చెయ్యలేరు. పైపై అందాల ఆకర్షణకు లోబడి అదే ప్రేమ అనుకొని మోసపోతారు."

శ్రీహరి చెప్పిన మాటల్ని శ్రద్ధగా మననం చేసుకునేవాడు, శేషగిరి. "నిజమైన ప్రేమ—'స్వార్థం వుండకూడదు—త్యాగం కావాలి—భూమి మీద జన్మించిన ఏ కొద్దిమందికో—రైట్. అయితే అన్నయ్యా నీకు తెలిసిన నిజమైన ప్రేమికుల పేర్లు కొన్ని చెప్పు?"

శేషగిరి ఇంత వివరంగా తను చెప్పిన విషయాల్ని నోటు' చేసుకోడం, సోదాహరణలతో చెప్పమని అడగడం శ్రీహరికి కొంచెం ఆశ్చర్యం కలిగింది. అయినా శేషగిరికి తన మాటలు చాలా ఆసక్తికరంగా వున్నాయి కాబోలు ననుకొని, "రోమియో జూలియట్, లైలా—మజ్నూ, రాధా—కృష్ణ వీళ్ళందరూ చరిత్ర ప్రసిద్ధి చెందిన ప్రేమికులు. పార్వతీ, దేవదాసులను కూడా ఆ కోవలోనే చేర్చవచ్చు" అని అన్నాడు.

"వీళ్ళందరిదీ నిజమైన ప్రేమేనా?"

"నిస్సందేహంగా. అటువంటి ప్రేమ సాధారణంగా విషాదాంతమైపోతుంది?"

"విషాదాంతం కాకుండా వుండాలంటే?"

"అది మన చేతుల్లో వుందా? పరిస్థితుల్నిబట్టి వుంటుంది పవిత్ర ప్రేమ ఉద్భవించినప్పుడు మతం, కులం, గోత్రం, ఇద్దరి మధ్యా సరిగా కుదిరాయో లేదో చూసుకొని మరీ పుట్టదుకదా! 'ప్రేమ గుడ్డిది' అని షేక్స్పియర్ అన్నట్లు హఠాత్తుగా ఇద్దరు—ఒక స్త్రీ, ఒక పురుషుడూ, తామెవరెవరో తెలుసుకోకుండా ప్రేమించేసుకుంటే సంఘంచూసి వూరుకుంటుందా? సంఘానికి వెయ్యి కళ్ళు. అందుకని ఆ ప్రేమ, సంఘంయొక్క ఇనుప కాళ్ళక్రింద నలిగి ..."

"అబ్బ!"

"సంఘ కోపాగ్నికి ఆహుతై......"

"నిజంగానే. . . ?"

"నలిగి నలిగి దగ్ధమైపోతుంది"

"అయ్యో!" అని మెల్లిగా మూలిగాడు శేష

3

"అదేమిట్రా? నీరసంగా వుందా? పద కాఫీ త్రాగివద్దాం" అని శ్రీహరి, శేషగిరి సీరియస్‌గా పెట్టిన మొహంచూసి తమ సంభాషణ విషాదాంతం కాకుండా శేషగిరిని "సౌతు ఇండియన్ హోటలికి" దారి పట్టించాడు.

"నువ్వన్నట్టు పవిత్రప్రేమ విషాదాంతమైతే... చాలా కష్టంగా వుంటుందిరా" అన్నాడు శేషగిరి, కాఫీలో మరికొంచెం పంచదార వేయించుకుంటూ. స్ట్రాంగ్ కాఫీని మెల్లిగా చప్పరిస్తూ, దాని సుగంధాన్ని ఆస్వాదిస్తున్న శ్రీహరి "ఎవరికి?" అని ఒక అడ్డు ప్రశ్న వేశాడు.

ఎవరికో చెప్పడం అంత అవసరంగా తోచలేదు కాబోలు శేషగిరి మౌనం వహించాడు. ఇంతలో "ఆంధ్రా క్లబ్బు సెక్రటరీ మిస్టర్ రఘుపతి—కాఫీ కోసం వచ్చినవాడు—వీళ్ళనిచూసి, "మీకోసం ఇద్దరు మనుష్యుల్ని పంపించాము. క్లబ్బు వార్షికోత్సవం గురించి మనమంతా చర్చించాలి. పదండి ముందు క్లబ్బుకు వెళ్దాం" అని వాళ్ళ నిద్దరినీ క్లబ్బుకు తీసుకువెళ్ళాడు. శ్రీహరికి ఈ మార్పు కొంత హాయినిచ్చింది శేషగిరికి పవిత్రప్రేమ సంఘం కాళ్ళక్రింద ఎలా నలిగిపోతోందో కొంత అర్థమైంది.

మర్నాడు సాయంకాలం శేషగిరి ఆఫీసునుంచి వస్తూనే "అన్నయ్యా! నీతో ఒక ముఖ్యమైన విషయం మాట్లాడాలి. అలా 'తెలంకడీ గార్డెన్స్' వైపు వెళ్దాం పదరా" అని శ్రీహరిని బయల్దేర తీశాడు. ఇంత అత్యవసర విషయం ఏమిటో శ్రీహరికి అర్థం కాలేదు. శేషగిరి ఉద్యోగం మానేస్తున్నాడో, ఎవరితోనైనా దెబ్బలాడేడో క్లబ్బులో ఏమైనా మాట పట్టింపులువచ్చాయో, శ్రీహరికి ఏదీ తెలియలేదు. బట్టలు వేసుకుంటున్న శ్రీహరి ఆ ముఖ్యమైన విషయమేమిటో త్వరగా చెప్పరా! అని శేషగిరిని అడుగుదామనుకున్నాడుగాని, శేషగిరియొక్క 'సీరియస్' మొహం చూసి అడగడానికి కూడా జంకాడు.

ఇద్దరూ సైకిళ్లెక్కి బయల్దేరారు. గిరిపేట దాటి కొంతదూరం వెళ్లేదాకా ఇద్దరూ ఏమీ మాట్లాడలేదు. సాయంకాలంపూట దూరంగా కొండలూ, చుట్టూ ఎక్కడ చూసినా పెద్ద పెద్ద చెట్లూ, మంచి తోటలూ, తారు రోడ్డుమీద ఎక్కువ మంది జనం లేరు. సైకిళ్ళమీద శ్రీహరీ, శేషగిరి వెళ్తూ అనేక విషయాలు ఆలోచించుకుంటూ, మౌనంగా తొక్కుతున్నారు. చివరి శేషగిరి "నేను చెప్పే విషయం శ్రద్ధగా విని, నీ అభిప్రాయాన్ని చెప్పాలిరా!" అన్నాడు.

"అలాగే. తప్పకుండా"

"అసలు ఒక స్త్రీ ఒక పురుషుడిని ప్రేమిస్తోందో లేదో ఎలా తెలుసుకోగలంరా?"

శ్రీహరి కొంచెం దగ్గాడు. శేషగిరి అంటున్న దేమిటా! అని ఆలోచించాడు. ముఖ్యమైన విషయం అంటూ, తనని తీసుకువచ్చి 'స్త్రీ'—పురుషుడూ—ప్రేమా అంటాడేమిటి?

"అది సరేగాని ముందు నువ్వు చెప్పదల్చుకున్న ముఖ్య విషయమేమిటో చెప్పరా. ప్రేమ గురించి తరువాత మాట్లాడుకుందాం."

"ఇదేరా నేనన్న విషయం. ఇందులో నీ మాటల మీద ఒక వ్యక్తి భవిష్యత్తంతా ఆధారపడివుంది."

"ఒరేయ్! నువ్వేదో కొంపమునిగే విషయము చెప్పి, ఎవత్తో ఎవడినో ప్రేమించిందో లేదో చెప్పమంటావేమిటి? నేనేం జ్యోతిష్కుణ్ణా! అయినా ఇంకొకరి విషయాలు మనకెందుకు. ఈ విషయాల్లో మనం ఎంత దూరంగావుంటే అంత మంచిది."

"ఎవరి విషయాలో అయితే నేను నిన్నెందుకడుగుతాను! ఇది నా స్వంత విషయమే."

"ఏమిటీ! నీ స్వంత విషయమా? ఇన్నాళ్ళబట్టీ చెప్పావుకాదేం. ఇక్కడ మన తెలుగు అమ్మాయిలెవరూ నాకు కనిపించలేదే!"

"తెలుగమ్మాయికాదురా. మహారాష్ట్రులే. అందుకే ఇంతగొడవ పడాల్సి వస్తోంది."

శ్రీహరికి కొద్ది కొద్దిగా అర్థమవసాగింది. రోజూ తనచేత ప్రేమ గురించి తెగ వాగిస్తూ, ప్రేమ తత్వాన్ని గురించి అనేక ప్రశ్నలు వేస్తున్న శేషగిరి ప్రస్తుతం 'మజ్నూ' అవతారం దాల్చాడన్నమాట!

"అయితే 'లైలా' ఎవర్రా? ఉండుండు. నే చెప్తా......మిస్ సుధాదేశ్‌పాండే!"

"రైట్. మిస్ సుధనే నేను ప్రేమించానురా. కానీ........"

"ఏం? కొంపతీసి నీ ప్రేమను ఆమె నిరాకరించలేదుగదా?"

"ఇంకా అంతవరకూ వెళ్ళలేదురా! నేను ఆమెకు సూటిగా నా ప్రేమని వ్యక్తం చెయ్యలేదింతవరకూ. కానీ ఆమెను వివాహం చేసుకోనిదే బ్రతకలేనురా. అటువంటి అందమైనదీ, తెలివైనదీ, మంచి హృదయం కలదీ నేనంటే అభిమానపడేదీ వెయ్యి జన్మలెత్తినా భార్యగా దొరకడం కష్టంరా."

"నిజమే కాని........అసలు నువ్వు విషయమంతా పూర్తిగా చెప్తేనేకాని, నాకెలా తెలుస్తుంది?"

"నేను ఆఫీసులో ప్రవేశించిన వారం రోజులకి మిస్ సుధ మా సెక్షనుకి వచ్చింది. అంతకుముందు మరో సెక్షనులో పని చేసేదట. కాని ఆ 'సెక్షన్ హెడ్' తనకి 'ఫామిలీ' లేదనీ, ఒంటరిగానే [illegible]న్నాననీ, సాయంకాలం ఒకసారి తన యింటి[illegible] న్నాడట సుధని. ఒంటరిగా వుండడం [illegible] కాదనీ—కొన్నాళ్ళు హాస్పిటల్లో వుండి [illegible] రూళ్ళ కర్రతో వాడి నెత్తిమీద ఒక్కటిచ్చింది[illegible]. వెంటనే సెక్రటరీ దగ్గరికివెళ్ళి వాడిమీద రిపోర్టు చేసి 'సెక్షన్' మార్పించుకుందిరా."

"అచ్చా! అయితే చలాకీపిల్లే నన్నమాట!"

"అంతే ననుకున్నావా! టెన్నిస్ చాలా బాగా ఆడుతుంది. స్విమ్మింగ్‌లో కాలేజి ఛాంపియన్. పాట కూడా చాలా బాగా పాడుతుంది. కోపంవస్తే ఎలాటివాళ్ళనీ లెక్కచెయ్యదు. మళ్ళీ అంత అమాయకంగా మాట్లాడే మనిషి ఇంకొకతె కన్పించదు. నా ప్రక్కసీటే ఆమెది. ఇద్దరం తక్కిన వాళ్ళ కన్నా పని తొందరగా పూర్తి చేసేస్తూంటాం. ఆఫీసులో బోలెడంతసేపు మాట్లాడుకుంటూ వుంటాం"

"దేన్ని గురించి?"

"అనేక విషయాలు; సినిమాలూ, క్రికెట్ మాచెస్, రాజకీయాలూ, ఇంకా ఏవితోస్తే అవి. ఆమెతో పరిచయమైన దగ్గర్నుంచీ నా జీవితమే మారిపోయింది. ఒక్కొక్కప్పుడు రికార్డు రూములో ఇద్దరమే వుంటూ వుంటాం. అలాంటప్పుడు ఆమె మొహం నేనూ, నా మొహం ఆమె చూస్తూ ఒకళ్ళొకరు మర్చిపోతూ, ఏవో వూహాల్లో తేలిపోతూంటాం. అప్పుడు ఆమెతో, ఆమెను ప్రేమిస్తున్నానని చెప్పాలని వుంటుంది. కాని ఆమె ఏమంటుందో అని సందేహంవచ్చి, నన్ను నేను అదుపులోకి తెచ్చుకుంటూంటాను."

"అయితే ఇంతకీ నువ్వామెను ప్రేమిస్తున్న సంగతి ఆమెతో చెప్పలేదా?"

"లేదు. ఆమె ఇంతవరకూ నన్ను ఎంతో గౌరవంగా చూస్తోంది. ఒక్కొక్కప్పుడు తన ఇంటి విషయాలు కూడా నాతో చెప్పుకుని నా సానుభూతికోరుతూ వుంటుంది. 'మిస్టర్ రావు మనది ఒకే జాతి కాకపోయినా మన స్నేహం ఎంత దృఢమైనదో చూడు. ఎప్పటికీ మనం ఇలాగే వుండాం' అంటుంది."

"అంటే స్నేహితులుగానా?"

"అదే తెలియటం లేదురా. ఆమె నన్ను ఏ దృష్టితో చూస్తోందో తెలియనప్పుడు. నేను నా ప్రేమను వెల్లడి చేస్తే......"

"నిన్ను కూడా హాస్పిటల్‌కి పంపొచ్చు."

"దానికోసం నేను జంకటంల్లేదు. ఆమె దృష్టిలో ఒక నీచుడ్క్రింద పరిగణింపబడ్తానేమోనని భయంగా వుంది"

"అయితే మరి ఎన్నాళ్ళిలా నీప్రేమను దాచుకొని బాధ పడ్తావు?"

"నువ్వు నాకీ విషయంలో సాయంచెయ్యాలిరా."

"నేను నీకేమి సాయం చెయ్యగలనురా?"

"నేనొక ప్లాను ఆలోచించాను. ఏమీ లేదు. సుధని ఏదో ఫంక్షన్‌పేరుపెట్టి మన ఛాడ్జిలో టీ ఇస్తాము రమ్మని పిలుస్తాను. అప్పుడామె తత్వాన్ని

(44వ పేజీ చూడండి)

---

ఆసుపత్రిలో ఉన్న ఒక రోగికి లాట్రీలో లక్ష రూపాయలు వచ్చింది. కాని ఆరోగికి తెలియదు. ఆలాట్రి మేనేజరు డాక్టరు వద్దకు వచ్చి ఈలా చెప్పాడు:

"ఆరోగికి లాట్రిలో లక్షరూపాయలు వచ్చింది. అతనికి ఈడబ్బు ఇవ్వండి. ఇప్పుడే ఇవ్వకండి. అతను ఇప్పుడు చాల జబ్బులో ఉన్నాడు. కాబట్టి లక్షరూపాయలు వచ్చిందంటె అతని గుండె పట్టుకుని చస్తాడేమో. అతను ప్రశాంతముగా ఉన్నప్పుడు ఇవ్వండి అని వెళ్ళిపోయాడు. డాక్టరు ఒకరోజు ఆరోగివద్దకొచ్చి ఏమయ్యా నీకు లక్షరూపాయలు లాట్రీలో వస్తే నాకెంత ఇస్తావు అని అడిగాడు. ఆరోగి తటాలున వస్తే నీకు 50 వేల రూపాయలు ఇస్తాను. అని చెప్పాడో లేదో ఆ డాక్టరు ఆఁ, అని చచ్చిపోయాడు.

ఎస్. చంద్రమోహన్ (తిరుపతి).

కనిపెట్టి నా ప్రేమ గురించి ఆమెతో నువ్వు చెప్పెయ్. ఆమె ఇష్టపడే సూచన కన్పించిందా— మా యిద్దరికీ 'లైన్ క్లియర్' సిగ్నలిచ్చెయ్యి. లేక పోతే 'రెడ్' సిగ్నలు చూపించు"

"బాగానే వుందికాని 'లైన్ క్లియర్' అంటే నీ వుద్దేశమేమిటి?"

"అంటే నువ్వు కాస్త నాకు "హింట్' ఇచ్చి తప్పుకుంటే, నేనిప్పుడు నా ప్రేమను వ్యక్తం చేస్తాను."

"అంతేనా? మరి తర్వాత కార్యక్రమం నువ్వను కున్నంత సులభంకాదే!"

"ఏం? ఆమె యిష్టపడినట్లయితే వెంటనే పెళ్ళి చేసేసుకుంటాను."

"మరి మీ అమ్మా, నాన్న, వాళ్ళమ్మా, నాన్నా ఒప్పుకోవద్దా?"

"అవన్నీ 'మైనర్ థింగ్సు' వాటి గురించి తరువాత ఆలోచిద్దాం. ముందర ముఖ్యమైన విషయాన్నిగురించి ఆలోచించు."

శ్రీహరి చాలాసేపు ఆలోచించాడు. కాని వీళ్ళ యిద్దరి పెళ్ళికీ బోలెడన్ని ఆటంకాలు కన్పిస్తూనే వున్నాయి. సుధను తను ఎక్కువగా 'స్టడీ' చెయ్యలేదుగాని శేషగిరి మాటల్నిబట్టి ఆమెకు శేషగిరంటే ఇష్టంలాగే వుంది. పోనీ సత్యాన్ని కూడా 'కన్సల్ట్' చేద్దామంటే శేషగిరి సత్యాని కీ విషయం ఎంతమాత్రం తెలియనివ్వద్దన్నాడు. శేషగిరికి తన తలి తండ్రులకన్నా అంత భయంలేదు గాని, సత్యం దగ్గర చాలా భయం, గౌరవమూనూ. ఇంతకీ ఒక తెనుగు అబ్బాయి మహారాష్ట్రపు పిల్లను పెళ్ళాడడమంటే మాటలా? శ్రీహరికి తన పినతల్లి జ్ఞాపక మొచ్చింది. ఆవిడ ఈ మహా రాష్ట్రపు కోడల్ని గుమ్మమెక్కనిస్తుందా? వీళ్ళ ఈ వూళ్ళో కాపరం చెయ్యాలిసిందే. మధ్య తను ఈ సమస్యల్లో ఇరుక్కున్నాడే!

మర్నాడు సాయంకాలం శేషగిరి హుషారుగా వచ్చాడు. శ్రీహరి, శేషగిరి వుత్సాహాన్ని, సుధని టీ కి పిలిస్తే రావడానికి ఆమె అంగీకరించడమే కారణమని అర్థం చేసుకున్నాడు. శేషగిరి, శ్రీహరి దగ్గరికివచ్చి "అన్నయ్యా! మంచి ఛాన్సు. సుధ మనల్ని ముగ్గురినీ రేపు తన యింటికి టీ పార్టీకి పిల్చింది" అన్నాడు.

"ఏమిటి విశేషం?"

"రేపు తన పుట్టిన రోజట. సాయంకాలం ఆరు గంటలకి పార్టీ. ఆమెను స్టడీ చెయ్యడానికి నీకు మంచి అవకాశం దొరుకుతుంది.

"మరి సత్యం కూడా వుంటాడే?"

"ఆ విషయం నువ్వు నాకు వదిలెయ్. వాడు ఎల్లాగా పార్టీకి రాడు. వాడికి రేపు ఆఫీసులో తీరేదు పనుంది. మనం మట్టుకు చాలా జాగ్రత్తగా ప్రిపేర్ అవ్వాలి. ఇవ్వాళ సుధ ఏమందో తెలుసా?"

"ఏమంది?"

"మిస్టర్ రావు. నువ్వు నాకు ఆత్మ బంధువ్వి. అందుచేత నిన్ను తప్ప ఇంకెవ్వరినీ పార్టీకి పిలవను. మీ బ్రదర్స్‌ను కూడా తీసుకురా! అందిరా"

శ్రీ హరికి ఈ ప్రేమ గురించి అగమ్య గోచరంగా

# ప్రణయావేశం

(19 వ పేజీ తరువాయి)

వుంది. శేషగిరిలో ప్రత్యేక గుణాలేమీలేవు. చదువు డబ్బూ, తెలివీ, అందమూ అన్నీ వున్న సుధ, శేష గిరిలో ఏంచూసి ప్రేమిస్తోంది? 'నువ్వు నాక ఆత్మ బంధువ్వి' అని ఒక స్త్రీ ఒక పురుషుణ్ణి అందంటే ఆమె అతన్ని సోదరుడిగానైనా భావిస్తూ వుండాలి. లేదా తన ప్రేమ కర్హమైన వాడిగానైనా భావించాలి. ఒకవేళ ఆమెదంతా సోదర ప్రేమ అయితే శేషగిరిని ముందుగానే దానికి సిద్ధపర చడం మంచిది.

"ఒరేయ్! ఆత్మబంధువు అంటే రెండర్థాలున్నాయి. సోదరుడిగా చూసుకునేవాణ్ణి కూడా ఆత్మ బంధువే అంటారు......"

"అవునురోయ్! కొంపతీసి చివరికిదంతా సోదర ప్రేమ అంటుందేమిటి? అలాగైతే నాకు "పాటా

చరిత్ర పాఠంపైన విసుగు పుట్టి రామారావు కిటికీలోంచి దూరంగా గేదెపాలుతీస్తున్న దృశ్యాన్ని చూస్తూ కూర్చు న్నాడు. ఇది గమనించిన ఉపా ధ్యాయుడు, రామారావ్! హుమయూన్ పాలిస్తూఉండగా ఏం జరిగింది?" అని గద్దించాడు. రామారావు కంగారుగా లేచి "గేదె తన్నేద్దామని చూసింది సార్!" అన్నాడు.

సియం సైనేడే శరణ్యం" అన్నాడు శేషగిరి బిక్క మొహంతో.

"ఖంగారు పడకు. రేపు సాయంకాలం ఏదో ఒకటి తేలిపోతుంది."

శేషగిరి అన్నట్లే సత్యం తనకు ఆఫీసు వర్కుందని పార్టీకి రాలేననీ చెప్పాడు. సాయంకాలం ఆరు గంటలకల్లా! శ్రీ హరి, శేషగిరీ ఇద్దరూ మంచి సూట్లు వేసుకొని, చేతుల్లో ఖరీదైన ప్రజంట్లు పట్టుకొని మిస్ సుధ ఇంటికి బయల్దేరారు.

మర్నాడు.

మిస్ సుధ తండ్రి అశోక్ దేశపాండే, రిటైర్డు జడ్జి! ధంతోలీలో మంచి భవనం కట్టించాడు. ఆయునకు ఆరుగురు కూతుళ్ళు, ఇద్దరబ్బాయిలు. అబ్బాయిలిద్దరూ మంచి హోదాలలో వున్నారు. ముగ్గు రమ్మాయిలకు పెండ్లి చేశాడు. ఇంకా ముగ్గురున్నారు పెళ్ళికి. ఆయునకు పిల్లలంటేనూ, ముఖ్యంగా ఆడపిల్లలంటేను చాలా ప్రేమ. వాళ్ళ యిష్టం వచ్చినట్లు నడుచుకోనిస్తాడు. పరమ వేదాంతి. పగలల్లా భగవద్గీతా, భారతం, రామా యణం, జ్ఞానేశ్వరీలాంటివి చదువుకోడం, సాయం కాలం తోట పని చెయ్యడం ఆయన కలవాటు.

శ్రీహరీ, శేషగిరీ వచ్చేటప్పటికి ఆయన తోటలో వున్నారు. సుధ మేడమీదనుంచి వీళ్ళనుచూచి క్రిందకుదిగివచ్చి వీరి నిద్దరినీ ఆహ్వానించి, హాలు లోకి తీసుకువెళ్ళి కూచోబెట్టింది. సుధ అలంకారం శేషగిరి ప్రత్యేకంగా పరిశీలించటంచూసి శ్రీహరి తనలో తను నవ్వుకున్నాడు. రోజాకలర్ పట్టు చీర, మహారాష్ట్ర పద్ధతిలో కట్టుకుని, అదే కలరు జాకెట్టు వేసుకుంది. తలంటి పోసుకొనివుందేమో జుట్టులో నొక్కులు బాగా కన్పిస్తున్నాయి. జడ చట్ట చుట్టి పువ్వులు పెట్టుకుంది. మొత్తం మీద ఆమె ఒక గులాబీ పువ్వులా వుంది.

శేషగిరిని ఆహ్వానించడంలోనూ, అతనితో మాట్లాడడంలోనూ, ఆమె మొహంలో ద్యోతక మవుతున్న విశేష అభిమానం శ్రీహరి కనిపెట్టా డు. ప్రతీదానికీ "మిస్టర్ రావు నీ కిష్టమని శ్రీఖండ్ చేయించాను" "మిస్టర్ రావు నువ్వు రోజా కలర్ లైక్ చేస్తావని ఈ చీర కట్టుకున్నాను" "మిస్టర్ రావు నిన్ను మా 'ఫాదర్'కి పరిచయం చేస్తాను" అని ఆమె శేషగిరిగురించి ప్రతీ నిముషమూ ఎంతో శ్రద్ధ చూపించడంతో శ్రీహరికి పూర్తిగా అనుమానం తీరిపోయింది. ఆమె నిస్సందేహంగా శేషగిరిని ప్రేమిస్తోంది. శేషగిరి ఆమెతో తన మనస్సులో వున్నది చెప్పెయ్యచ్చు, అనుకున్నాడు శ్రీహరి.

ఇంతలో సుధ అక్కా, తండ్రీ కూడా లోపలికి వచ్చారు. సుధ తండ్రికి వీరిద్దరినీ పరిచయం చేసింది. సుధ అక్క మునుపు వారిని స్టేషనుల్లో చూసివుండడంచేత, తానే వారిని పలకరించింది. ఆమె పేరు సుజాత. ఆమె బి. ఏ. పాసయి ఎం. ఎ. కి కట్టింది. ఆమె కూడా వీరితో చనువుగా మాట్లాడసాగింది. ఆమె కూడా ఎకనామిక్సు తీసు కోవడంవల్ల శ్రీహరితో ఎక్కువగా మాట్లాడసాగింది.

దేశపాండేగారు శేషగిరిని అనేక ప్రశ్నలు వేస్తు న్నారు. అతను ఏం చదివిందీ, భవిష్యత్తులో ఏం చెయ్యదల్చుకున్నదీ, వివిధ విషయాలమీద అతనికి ఎలాంటి అభిప్రాయాలున్నదీ అన్నీ తెలుసు కుంటున్నారు.

మిస్ సుధ ఆరు ప్లేట్లు పెట్టింది. శ్రీహరి ఆరవ ప్లేటు ఎవరికాఅని ఆలోచిస్తున్నాడు. ఇంతలో బయట మోటరు సైకిలు ఆగిన చప్పు డయింది. సుజాత కిటికీలోంచిచూసి "శంకర్ కూడా వచ్చేశాడు. సుధీ! టీ తీసుకురా" అని సుధతో అంది. సుధ ప్లేట్లనిండా గులాబ్‌జాములూ, సమోసాలూ, మిక్చర్, బిస్కట్లూ, పళ్ళూ అన్నీ వేసేసింది. లోపలికివెళ్ళి టీ కెటిల్ ట్రే లో కప్పులూ సాసర్లూ బాయ్‌చేత పట్టించుకు వచ్చింది.

నల్లగా, పొడుగ్గా వున్న ఒక వ్యక్తి లోపలికి వచ్చాడు. అతను రాగానే దేశపాండేగారూ, అక్కా చెల్లెళ్ళూ గౌరవంగా ఆహ్వానించారు. అతని పేరు శంకర్

# ప్రణయావేశం

సత్యం పగలంతా కష్టపడి పని చెయ్యడంవల్ల వెంటనే నిద్రపోయాడు. శ్రీహరికి నిద్ర పట్టలేదు ఇంతకాలం సుముఖంగా వుందనుకున్న శేషగిరి ప్రణయ వ్యవహారం ఇలా విషాదాంతమైందేమా! అని ఆలోచిస్తూ ఒక అరగంట గడిచాక, శేషగిరి ఏం చేస్తున్నాడా అని అతని పక్కవేపు చూశాడు. శేషగిరి పక్కమీదలేడు.

శ్రీహరిలేచి వరండాలోకి వెళ్లాడు. శేషగిరి సిగరెట్టు కాలుస్తూ వరండాలో కూచున్నాడు. శ్రీహరి దగ్గరకువచ్చినా మాట్లాడలేదు, శ్రీహరి.

"ఒరేయ్! నువ్వు అనవసరంగా మనసు పాడు చేసుకోకు. అన్నీ మనం అనుకున్నట్టే జరిగితే మనం దేవుడితో సమానమైపోదుం. ఏదో ఆమె నీలో కొంత ఆశను రెచ్చగొట్టింది. నువ్వు మన స్ఫూర్తిగా ప్రేమించావు. నీ తప్పేమీలేదు. ఇక ఆమెను మర్చిపో" అన్నాడు.

"నా బాధ నీకు తెలియదు అన్నయ్యా. నన్నిలా వదిలెయ్"

"నాకెందుకు తెలియదురా! కాని ఇప్పుడెంత ఆలోచించినా ప్రయోజనమేముంది. అనవసరంగా నువ్వు బాధపడడం తప్ప"

"ఇంత మోసం చేస్తుందనుకోలేదురా! ఆఖరి క్షణందాకా అభిమానం చూపిస్తూనేవుంది. సత్యం అన్నయ్య లేకపోతే అక్కడే నాలుగూ అడిగేద్దును. ఎన్ని మాటలు చెప్పింది! ఎంత ప్రేమ చూపింది! ఇవన్నీ అబద్ధాలనీ, నన్ను వట్టి 'ఫూల్'నిచేసి ఆడించిందనీ, ఇప్పుడు తెలుస్తోంది. ఛీ! ఈ ఆడవాళ్ళని నమ్మకూడదురా"

"నేను కూడా చివరివరకూ నిన్ను ప్రేమిస్తోందనే అనుకున్నానురా. మన తెనుగమ్మాయి అయితే ఇంత నటన చెయ్యగలిగివుండేదికాదు. మహారాష్ట్రుల లక్షణమే ఇది కాబోలు!"

"ఒరేయ్! నేను ఇంక ఆమెతో మాట్లాడదల్చుకోలేదు. ఆమె మొఖం కూడా చూడను. వీలైతే ఈ ఉద్యోగానికి రాజీనామా ఇచ్చేస్తాను లేకపోతే వాళ్ళు ట్రాన్స్‌ఫరు చేయించమని 'డైరెక్టర్ని' అడుగుతాను.

"శేషగిరీ—చూడు! ఒక స్త్రీ అందులోనూ—మన జాతికాదు. మన బంధువుకాదు నిన్ను మోసం చేసిందని, నీ భవిష్యత్తు నువ్వు పాడుచేసుకోకు. ఆమెను లెక్క చెయ్యవద్దు. జరిగినదంతా పీడకల అనుకోరా! పోయి పడుకుందాం"

శ్రీహరి ఎంత చెప్పినా శేషగిరి పడుకోలేదు. కొంతసేపయ్యాక శ్రీహరి వెళ్ళి పడుకున్నాడుగాని, శేషగిరి ఆలోచిస్తూ, సిగరెట్లు కాలుస్తూ రాత్రంతా మేలుకొనే వున్నాడు అతనికి నిద్ర రాలేదు.

ప్రొద్దున్న కాఫీ త్రాగుతూ సత్యం, శేషగిరిని "అలా వున్నావేంరా? జ్వరమొచ్చిందా?" అని అడిగాడు. శేషగిరి "అబ్బే! ఏంలేదు కొంచెం వంట్లో బాగుండలేదు. ఇవాళ ఆఫీసు మానేస్తాను" అన్నాడు.

సత్యం, శేషగిరివంటిమీద చెయ్యివేసి "ఫీవరుందిరా. థర్మామీటరు పెట్టుకుని చూడు" అని తను దగ్గరుండి థర్మామీటరు చూశాడు. శేషగిరికి బాగా జ్వరం వచ్చేసింది. నూట నాలుగు డిగ్రీలుంది. సత్యం డాక్టర్ని తీసుకొస్తానన్నాడు. శేషగిరి తగ్గుతుందన్నాడు.

శ్రీహరిని, శేషగిరిని చూస్తూ వుండమని, సత్యం ఆఫీసుకు వెళ్ళిపోయాడు. శ్రీహరి శేషగిరికి ఎంతో బోధించాడు. అన్నిటికీ శేషగిరి "సుధ నన్ను మోసం చేసిందిరా" అనడం తప్ప మరేమీ జవాబిచ్చేవాడు కాదు.

శేషగిరి ఆఫీసుకు సెలవు చీటీ పంపాడు. సుధకి శేషగిరికి వంట్లో బాగులేక ఆఫీసుకు రాలేదని తెలిసింది. సాయంకాలమేవచ్చి చూద్దామనుకొంది. సత్యాన్ని అడిగింది. "రావుకి ఎలా వుంది?" అని. సత్యం జ్వరంవచ్చిందని చెప్పాడు. సాయంకాలం ఎంత ప్రయత్నించినా, ఆమె పని తెమలలేదు. ఆమె ఆఫీసునుంచి బయల్దేరేటప్పటికి రాత్రి ఎనిమిది గంటలయింది. అందుకని తిన్నగా తన ఇంటికి వెళ్ళిపోయింది.

సత్యం సాయంకాలం ఆఫీసునుంచి వస్తూ డాక్టర్ని తీసుకువచ్చాడు. శేషగిరికి ప్రొద్దుటినుంచీ జ్వరం అలాగేవుంది. డాక్టరు పరీక్షచేసి 'ఏమీ జబ్బు లేదు అనీ, బహుశా ఎక్కువగా ఆఫీసు వర్కు చెయ్యడంవల్ల వచ్చివుంటుందనీ చెప్పి బాగా విశ్రాంతి తీసుకోమనీచెప్పి, మందు రాసిచ్చి వెళ్ళిపోయాడు.

శేషగిరి మూసిన కన్ను తెరవకుండా పడుకొన్నాడు సత్యం, శ్రీహరి అతనిపక్క దగ్గర కూర్చొని గంట గంటకీ టెంపరేచరు చూస్తూ రాత్రంతా గడిపారు. శేషగిరి జ్వర తీవ్రతలో "సుధా! నన్ను మోసం చేశావు!" అని పలవరించడం సత్యం విన్నాడు. సత్యానికి అనుమానంవేసి శ్రీహరిని అడిగాడు శేషగిరీ, సుధా దెబ్బలాడుకున్నారా? అని.

శ్రీహరి జరిగినదంతా సత్యంతో చెప్పేశాడు. సత్యం ఆలోచించి "సుధ అలా మోసం చెయ్యదే? ఇందులో ఎక్కడో పొరపాటుంది. రేపు నేను కనుక్కుంటాలే" అన్నాడు.

మర్నాడు ప్రొద్దున్నే సుధ వీళ్ళ లాడ్జికి వచ్చింది. సత్యం ఆమెను ఆహ్వానించి, శేషగిరికి ఒంట్లో బాగులేదని, రాత్రంతా ఎక్కువ జ్వరం కాచిందని చెప్పాడు. సుధ, శేషగిరినివెళ్ళి చూస్తానంది. సత్యం కొంచెంసేపు ఆగమనీ, తను సుధతో మాట్లాడ దల్చుకున్నానని చెప్పాడు. ప్రక్కగదిలో శేషగిరివద్ద కూర్చున్న శ్రీహరివచ్చి సుధను పల్కరించాడు. సుధకు సత్యం మాటలు అర్థం కాలేదు. తను రావును చూద్దామని ఎంతో ఆశతోవస్తే సత్యం తనతో మాట్లాడతాననడం ఆమెకు ఆశ్చర్యం కలిగించింది.

"మిస్ సుధా, నా తమ్ముడు మీ యెడల చాలా అభిమానంతో వున్నాడని మీకు తెలుసు. మీరు కూడా అతని యెడల చాలా స్నేహభావంతో వున్నారు నా తమ్ముడు చాలా అమాయకుడు. మీకు ఇంతకు ముందే వివాహం నిశ్చయమైందని తెలియక....'

"నాకా? వివాహమా?"

"అవును. మీకే మిస్టర్ శంకర్‌తో నిశ్చయమైందని....."

వరుడు."

శ్రీహరీ సత్యం ఒకరి మొహం ఒకరు చూచుకొన్నారు. శ్రీహరి "మరి నిన్న మిస్ సుజాత అలా చెప్పిందే?"

"ఏమని"

"శంకర్ మీ కాబోయే భర్త అని."

"పొరపాటు. ఆమె చెప్పడంలోనైనా పొరపడి వుండాలి. మీరు వినడంలోనైనా పొరపాటుగా విని వుంటారు."

"లేదు. ఆమెను మేము శంకర్ ఎవరని అడిగితే మా చెల్లెలికి కాబోయే భర్త అని చెప్పిందే?"

"అవును. నా తరువాతి చెల్లెలు కుసుమ్ బొంబాయిలో చిత్రలేఖనం అభ్యసిస్తోంది. ఆమె శంకర్ ప్రేమించుకున్నారు."

శ్రీహరి ఆశ్చర్యపోయాడు. సత్యం చిరునవ్వు నవ్వి "మిస్ సుధా! మీరు మమ్మల్ని క్షమించాలి. శేషగిరి మీమీద అనవసరంగా అపోహపడి జ్వరం తెచ్చుకున్నాడు" అది జరిగినదంతా సుధకు చెప్తుంటే శ్రీహరివెళ్లి శేషగిరితో ఈ సంగతి చెప్పేశాడు. శేషగిరి వెంటనేలేచివచ్చి "మిస్ సుధా! నిజంగానా? శంకర్‌కీ నీకూ ఏమీ సంబంధంలేదా? చెప్పు సుధా! చెప్పు!" అని అడిగాడు.

"మిస్టర్ రావు నిజంగానే చెప్తున్నాను శంకర్ కుసుమ్‌కి కాబోయే భర్త. నువ్వు నాకోసం ఇంత దిగులు......"

"చాలు. నాకింకేమీ చెప్పొద్దు. నిన్ను అనవసరంగా అనుమానించినందుకు క్షమించు."

"అసలు తప్పంతా నాదే మిస్టర్ రావు. ముందే మీకీవిషయం...."

"నో!నో!తప్పునాది·నీలాంటిదేవతనిశంకించాను."

"కాదు. తప్పు నాదే నీకు చాలా బాధకలిగించాను."

"ఎంతమాత్రమూకాదు. నిన్ననవసరంగా అపార్థం చేసుకున్నాను"

"అబ్బే! నా తప్పుకు నేను నన్నెప్పటికి క్షమించలేను."

"నువ్వు అమృతమూర్తివి."

"నువ్వు మహాత్యాగివి."

సత్యం "ఇద్దరూ ఆగండి. శేషగిరీ నువ్వు ఇక ఎంతమాత్రం ఆలస్యం చెయ్యకుండా ఆమె అభిప్రాయం కనుక్కుంటే తక్కిన ఏర్పాట్లు నే చేస్తాను. శ్రీహరీ పదరా అలా వెళ్ళొద్దాం" అని, సత్యం, శ్రీహరీ మేడదిగి క్రిందికి వెళ్ళారు.

శేషగిరి "సుధని "మా అన్నయ్య ఏమన్నాడో విన్నావా?" అని అడిగాడు.

సుధ నవ్వి "ఏమిటది?" అంది అమాయకంగా మొహంపెట్టి.

"నీ అభిప్రాయం కనుక్కోమన్నాడు."

"దేని గురించి?"

"మన వివాహం గురించి"

"నాకేం తెలియదు" అని ఆ గదిలోంచి బయటకు వెళ్ళిపోతూ, "నేను కూడా ఇవాళ సెలవు పెట్ట దల్చుకున్నాను. కాస్సేపటిలోవచ్చి, మీ జ్వరం సంగతేమిటో కనుక్కుంటాను. అంతవరకూ విశ్రాంతి తీసుకోండి" అని చెప్తూ మెట్లుదిగి వెళ్ళిపోయింది.